## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:52 | volume: 1 , Issue:52 | గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


# సెప్టెంబర్ 17

## తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి

- తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం...
- తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుకుందాం...
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది...
- మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...
- పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఆవిష్కృతమైన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి సాధించుకోకపోతే భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసిన వారిగా మిగిలిపోతామని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం. అందుకు అందరం ప్రతిజ్ఞ తీసుకుందాం. ఈ తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుకుందాం. ఎజెండాలు, జెండాలు పక్కన పెట్టి ప్రభుత్వం ప్రణాళికా బద్ధం చేస్తున్న అభివృద్ధిలో కలిసిరండి. ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం అండగా ఉన్నంత కాలం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తాం. ఈ రోజు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతానని, అందుకు మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఉండాలి" అని ప్రజాపాలన దినోత్సవ వేదిక నుంచి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. నిజాం నియంతృత్వ పాలనపై సాయుధ పోరాటంతో సామాన్యుడు సాధించుకున్న విజయానికి గుర్తుగా సెప్టెంబర్ 17 న నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "నిజాం నిరంకుశ పాలనపై జరిగిన పోరాటంలో 1948, సెప్టెంబర్ 17 రోజున ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛా పతాకను ఎగుర వేసిన రోజు. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలు రాయి. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం. ఈ ప్రజా పాలన దినోత్సవ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , డీజీపీ జితేందర్ తో పాటు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

- తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ ప్రకటన...
- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం...
- పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న...
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం...
- ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం...






తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి



- హైదరాబాద్ విమోచనంపై నరేంద్ర మోదీ వ్యాఖ్యలు...

హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకున్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన దారుణాలను ఆయన గుర్తుచేశారు. దశాబ్దాల పాటు గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసిందని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో బుధవారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. "ఈ రోజు, సెప్టెంబర్ 17, ఒక చారిత్రకమైన రోజు. సరిగ్గా ఇదే రోజున దేశం సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని చూసింది. భారత సైన్యం హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించి, భారతదేశ గౌరవాన్ని పునఃస్థాపించింది" అని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ విమోచన దినం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. "భారతమాత గౌరవం, ప్రతిష్ఠల కంటే ఏదీ గొప్పది కాదు" అని మోదీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో

# రాష్ట్రంలో నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు



తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలకు అనూహ్యంగా బ్రేకులు పడ్డాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలను పూర్తిగా నిలిపివేశాయి. ఈ హఠాత్పరిణామంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. తమకు ప్రభుత్వం నుంచి రూ. 1,400 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉందని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆరోపిస్తోంది. ఈ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. బకాయిలు చెల్లించేంత వరకు సేవలను పునరుద్ధరించేది లేదని ఆసుపత్రుల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ పరిణామంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్యశ్రీ సేవలను యథావిధిగా కొనసాగించాలని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలను ఆయన కోరారు. తాము కల్పించిన స్వేచ్ఛను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "గత తొమ్మిదిన్నర ఏళ్లుగా సేవలు కొనసాగించిన ఆసుపత్రులు, ఇప్పుడే ఎందుకు నిలిపివేశాయో చెప్పాలి. గత ప్రభుత్వ హయాంలో నెలకు రూ. 50 కోట్లు కూడా విడుదల కాని పరిస్థితి ఉండేది" అని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెలకు రూ. 100 కోట్లు చెల్లించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## కటీఆర్ తన వైఖరి స్పష్టం చేయాలి



- ములుగు జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం...

900 మంది రైతులకు నష్టపరిహారం అందించినందుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పార్టీ కార్యకర్త అని అంటారా.. కేటీఆర్ రైతు పక్షపాత దళారే పక్షాన ఉంటాడా తన వైఖరి స్పష్టం చేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు రైతులకు కట్టబెట్టి రైతు ల చావుకు కారణమైన దళారుల నుండి రైతులకు నష్టపరిహారం అందివ్వడం ములుగు జిల్లా కలెక్టర్ చేసిన తప్ప కేటీఆర్ సమక్షంలోనే పనిచేసే కలెక్టర్ ను అవమానించినట్టు మాట్లాడుతుంటే కేటీఆర్ స్పందించకపోవడం దురదృష్టం అని అన్నారు. నరసింహమూర్తి తన యావదాస్తి అమ్మి అయినా సరే బి ఆర్ ఎస్ గవర్నమెంట్ వస్తే కలెక్టర్ ను రాష్ట్రంలో లేకుండా చేస్తా అనడం సభవేనా అని మంత్రి సీతక్క అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు, ములుగు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి గారు, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న గారు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారు తదితరులు పాల్గొన్నారు.

## ఆయన కలలను నిజం చేయడానికే ప్రధాని మోదీ కృషి : రాజ్‌నాథ్ సింగ్



జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్‌నాథ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన సెప్టెంబర్ 17ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినంగా నిర్వహించింది. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న వేడుకలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పరేడ్ మైదానంలోని అమర జవాన్ల స్మృతి స్థల్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్దార్ వల్లభాయ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. భద్రతా బలగాల గౌరవవందనం స్వీకరించారు. పటేల్ సమర్థత వల్లే హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసిందని తెలిపారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ పటేల్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించారన్న రాజ్‌నాథ్, పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు మోదీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి స్వాతంత్ర్యాన్ని సిద్ధించారు : ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందన్న మరో కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని పేర్కొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం




**జహీరాబాద్, సెప్టెంబర్ 17 (మన వార్త):** కోహిర్ మండల ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్న పిఆర్ టియు స్థానిక మండల అధ్యక్షులు జె తిరుమలేష్ ను అధికారులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడుకున్న విద్యా (జ్ఞాన) బోధన చేస్తూ విద్యా వ్యవస్థలో ఆదర్శంగా నిలిచే ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి, అవార్డు లను ప్రధానం చేస్తూ ప్రోత్సహించడం ప్రభుత్వ ఆనవాయితీ. అందులో భాగంగా కోహిర్ మండల పరిధి పైడి గుమ్మల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జె తిరుమలేష్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కోహిర్ మండల ఎంపిడిఓ భారతి, ఎంఈఓ జకీర్ హుస్సేన్, పిఆర్ టియు జిల్లా ఉపాధ్యక్షులు, తోటి ఉపాధ్యాయులు కలిసి జె తిరుమలేష్ ను శాలువ, పూల మాలతో సన్మానించి అభినందించారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 18 (మన వార్తా ప్రతినిధి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని చుంచుపల్లి మండలంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్ ప్రెసిడెంట్ మహాకాళి శంకర్ అధ్యక్షత వహించగా, మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బుర్ర సతీష్, బీజేపీ సీనియర్ నాయకులు, రాంనగర్ బస్తి పెద్దమనిషి కర్రవుల మల్లయ్య రామారావు, బీజేపీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై దాడి చేస్తున్న కోండెంగలు చర్యలు తీసుకుంటామన్న అధికారులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 17 (మన వార్త):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పలు కాలనీ లలో కోడెంగలు విచ్చల విడిగా తిరుగుతూ దాడులు చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. రాంనగర్, శివాలయం, బాగారెడ్డి పల్లి, శాంతి నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ లతో పాటు పట్టణం లోని పలు కాలనీ లలో కోడెంగలు తిరుగాడుతూ ప్రజలపై దాడి చేసి తీవ్రంగా గాయ పరుస్తున్నాయని, వెంటనే చర్యలు తీసుకుని వాటి భారీ నుండి కాపాడాలని అధికారులను కోరుతున్నారు. బిఆర్ఎస్, జాగో తెలంగాణ నాయకులు అటవీ శాఖ అధికారులను కలిసి కొడెంగల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన అటవి శాఖ అధికారులు సిబ్బందితో కలిసి పట్టణం లోని పలు కాలనీలను సందర్శించి, బాధితులను పరామర్శించారు. ఉన్నత అధికారులతో మాట్లాడి కొడెంగ లను అటవి మార్గాన తరలించడానికి తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## గోడిగార్ పల్లి లో ప్రజా పాలన దినోత్సవం



**జహీరాబాద్, సెప్టెంబర్ 17 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం గొడిగార్ పల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాతీయ జండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ గౌడ్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలు



**కోహెడ సెప్టెంబర్ 17,మన వార్త రిపోర్టర్,** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి విశేష పూజలు జరిపారు. అనంతరం పంచారంగులతో కూడిన జెండాను సంఘం అధ్యక్షులు మీర్జాపురం శ్రీనివాస్ చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు మీర్జాపురం లింగమూర్తి చారి, మరియు అధ్యక్షులు మీర్జాపురం శ్రీనివాస్ చార్యులు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వకర్మలను చిన్నచూపు చూడడం సబబు కాదు అని వారు అన్నారు, ప్రభుత్వాలపరంగా విశ్వకర్మలకు రావలసిన రాయితీలను ప్రతి ఒక్కరికి అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మీర్జాపురం లింగమూర్తి చారి, అధ్యక్షులు మీర్జాపురం శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు నరసింహ చారి, కోశాధికారి సిరికొండ కిషన్ చారి, ముఖ్య కార్యవర్గ సభ్యులు మీర్జాపురం సంపత్ చారి, నా రోజు భాస్కరాచారి, మీర్జాపురం శ్రీకాంతాచారి, మీర్జాపురం సంపత్ చారి, మీర్జాపురం రాకేశ్ చారి, రాళ్ల బండి సతీష్ చారి, రేవోజు బాలయ్య చారి, ఉల్లెంగల బాబు చారి, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ ల పంపిణీ



**కల్వకుర్తిసెప్టెంబర్ 17 మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ కార్యక్రమం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ వినూత్న పద్ధతిలో ముందుకు సాగుతున్నారు. మెరిట్ సాధించినవిద్యార్థులనుప్రోత్సహించాలని సంకల్పంతో 10, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో 98 శాతం మార్కులు సాధించిన 120 మంది విద్యార్థులకు విద్యాసంకల్ప, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, స్టూడెంట్ మెరిట్ స్కాలర్ షిప్ ప్రోగ్రాం చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులను క్లబ్ ఇంటర్ నేషనల్ సహకారం తో పంపిణీ చేశారు. దాదాపు 12 లక్షల రూపాయల చెక్కులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యను మించిన శక్తి లేదన్నారు. చదువు ఉంటే ఎక్కడైనా జీవించడంతోపాటు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని రమేష్ బాబు ఉన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలుచేపడతామన్నారు. సీనియర్ఎక్స్క్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిద్దా సూర్య ప్రకాష్ రావు, కార్యదర్శి గార్ల పాటి శ్రీను, సుజాత రమేష్,మాజీ యాదా నాగేశ్వర్, నులి వెంకట రమణ మూర్తి వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లోసెంట్రింగ్ బాక్సుల దొంగతనాల కేసులో 8మంది నిందితులు గుర్తింపు, 7మంది అరెస్ట్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 17 మన వార్త :**అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరిగిన సెంట్రింగ్ బాక్సుల దొంగతనాల కేసులను పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ నెల 4వ తేదీ, 9వ తేదీలలో చోటుచేసుకున్న దొంగతనాల కారణంగా స్థానికులలో భయాందోళనలు నెలకొన్నాయి. మొత్తం రూ. 4 లక్షల విలువైన సెంట్రింగ్ సామగ్రి అపహరించబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో పాలుపంచుకున్న 8మందిని పోలీసులు గుర్తించారు. వారిలో 7మందిని అరెస్ట్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నాడు. 1.కథుల గోపాల్ (48) జిహెచ్ఎంసి గార్బేజ్ వర్కర్, జూబ్లీహిల్స్ 2.కథుల సుధీర్ (20) గోపాల్ కుమారుడు, స్టూడెంట్, జూబ్లీహిల్స్ 3.చోడి దుర్గా చైతన్య (19)స్టూడెంట్, వెంకటగిరి కాలనీ 4.డాండాల ఎబినేజర్ బంటి (19) ఫిల్మ్‌నగర్ 5.చోడి మోన్నారావు (20)ప్రైవేట్ ఉద్యోగి, వెంకటగిరి కాలనీ 6.గడ్డ సాయి వరుణ్ (19)స్టూడెంట్, ప్రసన్ననగర్, చింతల్ 7.మొహ్ద జహీర్ఉద్దీన్ (28) స్క్రాప్ వ్యాపారి, ముషీరాబాద్ 8.అద్నాన్ పాషా నయీమ్ ముషీరాబాద్ నివాసి (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసుల ప్రకారం, ప్రధాన నిందితులు గోపాల్ (A1) మరియు అతని కుమారుడు సుధీర్ (A2). వీరు జిహెచ్ఎంసి ఉద్యోగాన్ని ఆవరణంగా చేసుకుని, బంగ్లాలు మరియు నిర్మాణాల వద్ద సెంట్రింగ్ బాక్సులను ఎంచుకునేవారు. తమ స్నేహితులు (A3-A6) సహకారంతో రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడేవారు. దొంగిలించిన సామగ్రిని ముషీరాబాద్‌లోని స్క్రాప్ వ్యాపారి జహీర్ఉద్దీన్ (A7)కి అమ్మేవారు. అందిన డబ్బును పరస్పరం పంచుకుని వినియోగించుకునేవారని విచారణలో తేలింది. ఈ రాకెట్‌లో అద్నాన్ పాషా (A8) కీలక పాత్ర పోషించాడని, అతను ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. పోలీసులు నిందితుల వద్ద నుంచి రూ. 3 లక్షల విలువైన సెంట్రింగ్ బాక్సులు, నగదు స్వాధీనం చేసుకున్నారు. నేరాలకు ఉపయోగించిన జిహెచ్ఎంసి వాహనం (TS09UA 8434, 280 నంబర్)ను కూడా సీజ్ చేశారు. ఈ కేసును ఛేదించడంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సీసీ కెమెరా ఫుటేజ్, రహస్య సమాచారం ఆధారంగా నిందితులను పట్టుకున్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక పహారా, రాత్రి పహారా బృందాలను ఏర్పాటు చేశాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని అల్వాల్ పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో పోలీసులు తీసుకున్న చర్యలు స్థానికుల ప్రశంసలు అందుకున్నాయి. ఈ ఆపరేషన్‌ను డిసిపి మేడ్చల్ ఎన్. కోటిరెడ్డి పర్యవేక్షించగా, ఏసిపి పేట్ బషీరాబాద్ ఏ. బాల గంగిరెడ్డి, అల్వాల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. ప్రశాంత్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జి. తిమ్మప్ప, క్రైమ్ సిబ్బంది డి. ఆంజనేయులు, జి. రమాకాంత్, ఎం. జీవన్‌కుమార్‌లు కలిసి నిర్వహించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన పోలీసు బృందానికి ఉన్నతాధికారులు రివార్డులు అందజేయనున్నట్లు ఏసిపి తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రాధా స్మెల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో విశ్వకర్మ జయంతి వేడుకలు సునీల్ సరాఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం స్నేహిల్ సరాఫ్ తోపాటు హెచ్ఆర్ ప్రభాత్ కుమార్ గుప్తా, రవీందర్ సింగ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన రాధా ఐరన్ పరిశ్రమలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. స్వామివారి కృపా కటాక్షాలతో కంపెనీ యాజమాన్యంతో పాటు కంపెనీ సిబ్బంది అంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని వారు స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ యాజమాన్యంతో పాటు హెచ్ఆర్ లో ప్రభాత్ కుమార్ గుప్త, రవీందర్ సింగ్, రమేష్, తివారి తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 17 మన వార్త :**అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా స్వేచ్ఛ, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. ప్రజలు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి పట్ల పార్టీ కట్టుబాటు ఉన్నదని ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో తమ స్వరానికి విలువనిచ్చే పాలనలో భాగమై ఉన్నందుకు సంతోషం, గర్వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, A బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, 134 డివిజన్ అధ్యక్షుడు భాస్కర్, 133 డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణగౌడ్, కిట్టు రెడ్డి, రఘు, శివ, వెంకట్ రావు, శేఖర్, సుధాకర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మేరీ వీనస్, శకుంతల నాయుడు, పద్మిని, బబిత, లక్ష్మి, కృష్ణరెడ్డి, సాయి, శేఖర్, శ్రీశైలమ్ యాదవ్, విష్ణు రావు, వెంకటేష్, దేవేందర్, స్వామి, సందీప్ రెడ్డి, నవీన్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ....



**చేవెళ్ల సెప్టెంబర్ 17:మన వార్త ప్రతినిధి** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డీ కాంగ్రెస్ ప్రజా పాలన పేదల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్ రెడ్డి, PACS డైరెక్టర్లు కె. ప్రతాప్ రెడ్డి, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, సొసైటీ కార్యదర్శి వెంకటయ్య, నాయకులు ఫరూక్, ఖదీర్, చోట్, జైపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నారాయణ, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో దామోదర్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం రాములు, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి పుష్ప వేణి, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, జాతీయ జెండా ఎగరవేశారు, ఉదయం 9 గంటలకు తహశీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసేందుకు సమయం కేటాయించారు, కానీ 9 గంటల 20 నిమిషాల వరకు వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు జెండా ఎగరవేసేందుకు వెళ్లగా తహశీల్దార్ రాకపోవడంతో వేచి ఉన్న అధికారులు నాయకులు వెనుతిరిగి పోయారు, అందరికీ 9 గంటలకు సమయం ఇచ్చి ఒక మండల మెజిస్ట్రేట్ సమయపాలన పాటించకుంటే ఎలా అంటూ స్థానిక నాయకులు విమర్శిస్తున్నారు,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరులకు నివాళులర్పించడం జరిగింది అని తెలిపారు, తెలంగాణ విమోచన దినోత్సవం యొక్క ప్రాధాన్యతను అందరికీ తెలిసే విధంగా విద్యార్థులకు పాఠ్యాంశాలలో చేర్చాలని వారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలంతా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు విమర్శించారు, సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని, రాష్ట్రంలో పూర్తిగా ప్రజాపాలన కొనసాగుతుందని గతంలో గడీల పాలన కొనసాగిందని గడిల పాలన మాకొద్దు ప్రజాపాలన కావాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట పిఎసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కుంట నరేష్, పూలపల్లి యాదగిరి యాదవ్, చిరంజీవి, వెంకట్రాంరెడ్డి, చంద్రం,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కుండపోత వర్షం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, సెప్టెంబర్ 18: (మన వార్తా ప్రతినిధి)** ఈరోజు కుండపోత వర్షం కారణంగా కొత్తగూడెం పట్టణంలోని రహదారులన్నీ నీటమునిగిపోయాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతం, ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ప్రజలు గంటల తరబడి ఇరుక్కుపోయి ఇబ్బందులు పడ్డారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని నీటి పారుదల సక్రమంగా నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాజీవ్ గాంధీ నగర్‌లో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 17 మన వార్త:**వెంకటాపురం డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్ బస్తీ వాసులు ప్రభుత్వ రేషన్ కోసం దూరంలోని షాపులకు వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తమ ఆరోగ్య సమస్యల కారణంగా రేషన్ తీసుకోవడంలో ఎన్నో కష్టాలు పడుతున్నారని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బస్తీలోనే ఒక రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ బస్తీ ప్రజలు తమ వినతిపత్రాన్ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు. ఎమ్మెల్యే దీనిపై స్పందిస్తూ జిల్లా పౌరసరఫరాల అధికారులతో మాట్లాడి త్వరలోనే రేషన్ సబ్‌సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబితా అనిల్ కిషోర్, సయ్యద్ మొసిన్, ఖలీల్, తాజుద్దీన్, రేహమత్ ఖాన్, ఆరిఫ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**మల్యాల, సెప్టెంబర్ 17(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల బిజెపి పార్టీ శ్రేణులు బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు జనగాం రాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతికి గౌరవ వందనాన్ని సమర్పించారు. పార్టీ శ్రేణులు మహనీయుల చిత్రపటాలకు నివాళి అర్పించి, నిజాంపాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బోట్ల ప్రసాద్, గాండ్ల భూమేష్, నీలం రవి, బండారి రాజు, గంగారాం, గోవర్ధన్, జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం- నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**చిన్న శంకరంపేటసెప్టెంబర్ 17( మన వార్తా ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, రుద్రారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు చాక్లెట్లు స్వీట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి చేశాడని భారత ప్రధానిగా నరేంద్ర మోడీ వర్తక వ్యాపారాలు చేసుకునే విధంగా జిఎస్టి సుంకాన్ని తగ్గించి వేసిన పాటు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు ప్రపంచ దేశాలు భారత వైపు చూసే విధంగా భారతదేశాన్ని ఎంతో అభివృద్ధి పరచడం జరిగిందని ఆ ఘనత కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి, సురేష్ గౌడ్, మూర్తి శంకర్, మండల నాయకులు నరేందర్ రెడ్డి, శీను, రాజు, బాబు, మధు, గంగాధర్, స్వామి, రమేష్, గోపాల్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**చేగుంట సెప్టెంబర్ 17 ( మన వార్తా ప్రతినిధి )**
చేగుంట మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భారతదేశానికి యుగపురుషుడు నరేంద్ర మోడీ అని వారు కొనియాడారు అన్ని దేశాల కంటే భారతదేశం ముందడుగులో ఉందని అభివృద్ధిలో అన్ని రంగాలలో భారతదేశం దూసుకుపోవడానికి కారణం నరేంద్ర మోడీ అని ఆ ఘనత ఆయనకే దక్కుతుందని వారు తెలిపారు గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మూడుసార్లు ఎన్నికై రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత నరేంద్ర మోడీ భారతదేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారికి అనేక రంగాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీ దేనని వారన్నారు చిన్నచిన్న వార్తక తమ వ్యాపారాలను సజావుగా చేసుకునేందుకు జీఎస్టీ వెసులుబాటు కల్పిస్తూ సుంకాలను తగ్గించి వ్యాపారస్తులు తమ వ్యాపారాలు సజావుగా కొనసాగేందుకు వెసులుబాటు కనిపించిన ఘనత నరేంద్ర మోడీ దేనని వారు తెలిపారు రష్యా చైనా దేశాలు కూడా మోడీ బాటలో నడుస్తున్నాయని భరతమాత దేశానికి ఒక ముద్దు బిడ్డ అయినటువంటి నరేంద్ర మోడీని అందించిందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఎల్లారెడ్డి, కరణం గణేష్ రవికుమార్, చిలుక మర్రి గోవింద్, రఘువీర్రావు, చింతల భూపాల్, కొండి స్వామి, సాయిబాబా, సత్యనారాయణ, బిక్షపతి, వెంకటేష్, శేఖర్ గౌడ్, నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ వెంకటాపురం 135వ డివిజన్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 17 మన వార్త :** అల్వాల్ వెంకటాపురం 135వ డివిజన్ పరిధిలోని కానాజీగూడలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోగురి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా, మన తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న నిజాం రజాకారుల పాలన నుంచి విముక్తి లభించింది. భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్‌ను చుట్టుముట్టి నిజాం పాలనకు ముగింపు పలికారు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటాం” అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ, మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు సుజాత, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రవికిరణ్, బీసీ మోర్చా రాష్ట్ర నాయకులు సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, యువమోర్చా నాయకులు శ్రీనాథ్, యువ నాయకులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. టెలికాన్ కాలనీ సభ్యుల సక్రియ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఇల్లంతకుంటలో టీయూడబ్ల్యూజే-హెచ్ 143 నూతన కార్యవర్గం ఎన్నికలు



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 17 (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే-హెచ్ 143 మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం పరశురాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నలుగురు అధ్యక్ష పదవికి పోటీ చేయగా, వోటింగ్ ద్వారా పైడి రాజు మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జంగిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చేరాల రాజు, కోశాధికారిగా కోలపురం మహేష్, ప్రచార కార్యదర్శిగా నాయిని తిరుపతి, సహాయ కార్యదర్శిగా బొల్లం సాయి రెడ్డి, ముఖ్య సలహాదారులుగా దొడ్ల దేవేందర్, బట్టు శ్రీనివాస్, మామిడి కమలాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడు పైడి రాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం పరశురాములు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రాల మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహమ్మద్ సలీమ్, ఆంజనేయులు, అనిల్, రాజు, నారాయణ, చందు, శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర గ్రామంలో రైతుల పంట నమోదు కార్యక్రమం చేవెళ్ల



**సెప్టెంబర్ 17:మన వార్త ప్రతినిధి** చేవెళ్ల మండల పరిధిలో కుమ్మెర గ్రామంలో రైతుల పంట నమోదు కార్యక్రమాన్ని చేవెళ్ల ఏఓ శంకర్ లాల్ పరిశీలించడం జరిగినది. రైతులు సాగు చేసిన పంట పొలాలను సందర్శించి చీడపీడలకు సంబంధించిన యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. మండలంలో పంట వేసిన ప్రతి రైతు విధిగా పంట నమోదు చేసుకోవాల్సిందిగా కోరడం జరిగినది. పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల కొనుగోలు, పంట నష్టపరిహారం, రైతు భరోసా వంటి పథకాల లబ్ధి ఉ ంటుంది అన్నారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి సర్వే నెంబర్ వారిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బాల కోటేశ్వరరావు మౌనిక రైతులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన పోషణ్ బి పడే బి శిక్షణ తరగతులు



**రామాయంపేట సెప్టెంబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)** రామయంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాథోడ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పోషన్ బిడేబి శిక్షణ తరగతులు నిర్వహించారు నేటితో శిక్షణ తరగతులు పూర్తయ్యాయి, ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహశీల్దార్ రజనీకుమారి హాజరయ్యారు, ప్రాజెక్టు పరిధిలోని ఏడు మండలాలకు సంబంధించిన 11 సెక్టార్లలో నుండి మొత్తం 280 సెంటర్లకు 280 మంది అంగన్వాడీ టీచర్లు ఉండగా 265 మంది అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు, ఈ సందర్భంగా పోషకాహార ప్రాధాన్యం ఆరోగ్య పరిరక్షణ మరియు సమాజం పై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు, చిన్నారులు మాత శిశువు, ఆరోగ్య రక్షణలో సరైన ఆహారం ఎంత ముఖ్యమో అధికారులు తెలిపారు, సరియైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించాలనే నినాదంతో రామయంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాథోడ్ స్థానిక తహశీల్దార్ రజని కుమారి, సిహెచ్ఓ డాక్టర్ సరిత, మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ, నిజాంపేట సిహెచ్ఓ కొండయ్య, హెల్త్ సూపర్వైజర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధన కోసం బీసీ సేన పోరాడుతుంది



**షాబాద్, సెప్టెంబర్ 17 (మన వార్త ప్రతినిధి)** బీసీల హక్కుల సాధన కోసం బిసి సేన ముందుండి పోరాడుతుందని షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొబ్బిలి గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం బిసి సేన అద్వర్యంలో పోరాట కార్యక్రమాలను చేపడుతుందని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా బీసీ సేనతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాటల వరకే తప్ప ఆచరణలో ఏ మాత్రం అడుగు ముందుకు పడటం లేదన్నారు. ఎంతోమంది నాయకులకు రాజకీయ భవిష్యత్తును కల్పించిన బీసీలు వారికి కావాల్సిన హక్కులను కల్పించడంలో వెనుకంజ వేస్తున్నారని బీసీలుగా మనమందరం ఐక్య మత్యంగా బిసి సేనతో మన హక్కులను సాధించుకునేందుకు కలిసి పోరాడుదామని షాబాద్ మండల బీసీ సేన . అధ్యక్షులు దయాకర్ చారి ఉ పాధ్యక్షులు వీరంపల్లి బాలరాజ్ యువజన విభాగం అధ్యక్షులు బండ అజయ్ కుమార్ మండల కార్యదర్శి బండ శివకుమార్ పిలుపునిచ్చారు అనంతరం బొబ్బిలి గామా గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ కమిటీ అధ్యక్షునిగా సిద్ధపురం శేఖర్ , ఉపాధ్యక్షునిగా బంటు చంద్రయ్య ప్రధాన కార్యదర్శి. పరివేద బాలరాజు యోజన అధ్యక్షులు వడ్ల కిరణ్ చారి ఉపాధ్యక్షులు చాకలి వినోద్ కుమార్ సభ్యులు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పాల్గొన్నారు. బీసీ సేన నాయకులు కడుమూరు ఆనంద్ మహేందర్ సత్యనారాయణ చారి శ్రీశైలం మాజీ ఎంపిటిసి మల్లేష్ భూషణ్ చారి కళాకారుడు శివ నర్సింలు నితిన్ రమేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం



**షాబాద్, సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా పెద్దవేడు గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆవిష్కరించడం జరిగింది ఈ కారిక్యమంలో డైరెక్టర్ చక్కటి దేవేందర్ రెడ్డి , అశోక్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి , వార్డు సభ్యులు రాజు , నారాయణ, మరియు గ్రామప్రజలు సురేష్ గౌడ్ మహేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొత్తగూడెంలో ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ



**–ఎమ్మెల్యేకూనమనేనసాంబశివరావు చేతులమీదుగా లబ్ధిదారులకు పత్రాలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17 (మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని 21వ వార్డ్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 52వ డివిజన్ సహాయ కార్యదర్శి, కొత్తగూడెం సీపీఐ టౌన్ కౌన్సిల్ సభ్యులు అజయ్ యాదవ్, అలాగే కొత్తగూడెం సీపీఐ టౌన్ మహిళా అధ్యక్షురాలు పైడిపల్లి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గృహ హీనులకు గృహ స్థలం కల్పించడం పేదల ఆత్మగౌరవానికి సంకేతమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వామపక్ష పార్టీలు ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉంటాయని హామీ ఇచ్చారు.

# పాండురంగాపురం పంచాయతీలో తెలంగాణ ప్రజా పాలన ఆవిష్కరణ



**–జెండా ఆవిష్కరణలో గ్రామ పెద్దల సమిష్టి హాజరు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాండురంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమాన్ని ఘనంగా ఆవిష్కరించారు. పంచాయతీ సెక్రటరీ మేడం ప్రజా పాలన జెండాను ఎగురవేయగా, గ్రామ పెద్దలు చిన్నంశెట్టి లక్ష్మీ నరసయ్య, మాజీ పెద్దమ్మ గుడి ధర్మకర్త ఆడపు చిన్న వెంకటరామయ్యతో పాటు పలు పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద ఆడపు చిన్న వెంకటరామయ్య మాట్లాడుతూ "తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమం ప్రతి గ్రామానికి అభివృద్ధి దిశగా దారి చూపుతుందని, పంచాయతీ ద్వారా జరిగే పనులు పారదర్శకంగా ఉండి, ప్రతి కుటుంబానికి చేరుకోవాలని" ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ పెద్దల సమిష్టి హాజరుతో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా జరిగింది.

# చుంచుపల్లి మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవం...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 18 (మన వార్తా ప్రతినిధి):** చుంచుపల్లి మండలం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, సందర్భంగా జీవి మాల్ మేనేజ్మెంట్ వారు స్థానిక ప్రజలకు బట్టలు పంపిణీ చేసి, సామాజిక సేవలో తమ వంతు సహకారం అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్వో, గడ్డి మురళి, ,ఈవో, ప్రజలకు విమోచన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ ప్రజల స్వాభిమానం కోసం జరిగిన పోరాటం వల్లే ఈ రోజు సాధ్యమైందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందరూ కలిసి జెండా ఆవిష్కరణ చేసి, స్వాతంత్ర్య యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో ప్రజాపాలన దినోత్సవం



**–గ్రామ పంచాయతీ సెక్రెటరీ, కొప్పుల రమేష్. కరిచే రత్నకుమారి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా. జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ. భారత స్వాతంత్ర్య సమరంలో తెలంగాణ పోరాటం ఒక ప్రత్యేక చరిత్రను సొంతం చేసుకుంది. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సహా అనేక ప్రాంతాల్లో అమర వీరులు తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగ ఫలితంగా తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య ఫలాలను అనుభవిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటోంది. ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ మహిళా సమ్మెకు అధ్యక్షురాలు. కరిసే రత్నకుమారి. కుంటి పుష్ప. మేడికొండ ప్రసాద్. మేడికొండ కమలాకుమారి. మల్టీ పర్పస్ వర్కర్స్. రామ్ కోటి. మల్లికార్జున్. రేణిగుంట్ల లక్ష్మి. చొప్పరి లచ్చమ్మ, కడియాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17( మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళి కార్యక్రమం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు ఫహీమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవింద్, 58వ డివిజన్ కార్యదర్శి కోచర్ల రాకేష్, 52వ డివిజన్ సహాయ కార్యదర్శి అజయ్ యాదవ్, 54వ డివిజన్ సహాయ కార్యదర్శి ఇర్ఫాన్, సిపిఐ కౌన్సిల్ సభ్యులు జహీర్, నదీమ్, ఏఐవైఎఫ్ నాయకులు భూపేష్, చంద్రగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిపిఐ నాయకుడు అజయ్ యాదవ్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వెనుక వేలాది మంది విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతులు చేసిన త్యాగాలు స్మరించదగ్గవిగా నిలిచిపోయాయి. వారి త్యాగఫలితంగా మనం వేరే రాష్ట్రంలో స్వయం పాలన సాధించగలిగాము. అయితే, అమరుల కలలు నెరవేర్చడం ఇంకా పూర్తిగా జరగలేదు. సమాన హక్కులు, సమగ్ర అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు సరైన న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు. తెలంగాణకు నిజమైన గౌరవం అమరుల ఆశయాలను నెరవేర్చడంలోనే ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు కూడా అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ, వారి ఆత్మలను స్మరించుకున్నారు. పూలమాలలతో నివాళులు అర్పించారు.

# హత్య కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17 (మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం హత్య కేసులో నిందితుడు పల్లం సాయికుమార్ ఏ జగడం సాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాల ప్రకారం, 2022 అక్టోబర్ 24న రాత్రి కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ఏరియాలో జరిగిన గొడవలో బడికెల సంతోష్ కుమార్ ఏ బాబీపై పల్లం సాయికుమార్ దాడి చేసి, రోడ్డుపై పడేసి ఇటుకతో తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడి, అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. అబ్బయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో 15 మంది సాక్షులను కోర్టు విని, ఇరుపక్షాల వాదనల అనంతరం నిందితుడిని దోషిగా తేల్చింది. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మీ వాదించగా, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు, పిసి. హేమీలాల్ విచారణలో సహకరించారు. ప్రస్తుత ఇన్స్పెక్టర్ శివప్రసాద్ కేసు విచారణను ముందుకు తీసుకెళ్లారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**నార్సింగి సెప్టెంబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)** ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా నార్సింగి మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం తో పాటు నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ ఆనంద్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బీమరి సృజన, రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవికుమార్, ఐకేపీ భవనం లో మండల సమైఖ్య అధ్యక్షురాలు అనిత, శేరిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లలో ప్రధాన ఉపాధ్యాయులు, మండల పరిధి గ్రామాల లోని పంచాయితీ కార్యాలయాలలో కార్యదర్శులు, జాతీయ జెండా ను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో 90 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని, నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, విజయదశమి పండుగ వరకు గృహ ప్రవేశాలు చేసుకోవాలని కోరారు. ఇళ్లు మంజూరు అయిన కొందరు ఇంకా నిర్మాణం మొదలు పెట్టలేదని వారు ఇంటి నిర్మాణాలు త్వరగా మొదలు పెట్టాలని అన్నారు. ఎందరో అమరుల త్యాగ ఫలితం వల్ల రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.

# అన్నదాతలకు అన్నం అందించిన కాంపెల్లి కనకేష్ పటేల్

**–కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో 3 వ రోజు జగన్నాథపురం రైతు వేదిక వద్ద పాల్వంచ మండల రైతులకు భోజన వసతి ఏర్పాటు...**

**భద్రాది కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17 (మన వార్త ప్రతినిధి)** యూరియా బస్తాల కోసం పాల్వంచ మండలం, జగన్నాథపురం గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉదయం నుండి క్యూ లైన్లో వేచి ఉన్న పాల్వంచ మండల రైతులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మూడవ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు జగన్నాథపురం రైతు వేదిక వద్దకు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి ఈరోజు మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు తృప్తిగా భోజనం చేసి మనస్ఫూర్తిగా వారు ఆశీర్వాదాలు, దీవెనలు అందిస్తున్నారని వారు అందించే ఆశీర్వాదాలు, దీవెనలు తనకు చాలా సంతృప్తినిస్తున్నాయని రాబోయే రోజులలో రైతులు ఇలాగే ఇబ్బంది పడితే వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసిన తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సమాజంలోని సహృదయం గల దాతలు యూరియా బస్తాల కోసం వేచి ఉంటున్న రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద, జగన్నాథపురం రైతు వేదిక వద్ద ప్రతిరోజు రైతులకు యూరియా అందించాలి. పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్. పాల్వంచ పట్టణ, మండల ప్రాంతంలో 20 వేల మందికి పైగా రైతులు వ్యవసాయం చేస్తున్నారని, పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్దకు మరియు జగన్నాథపురం రైతు వేదిక వద్దకు రోజు సుమారు 500 మందికి పైగా రైతులు వచ్చి క్యూలైన్లలో వేచి ఉంటున్నారని ఈరోజు పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద యూరియా లేకపోవడంతో సరఫరా చేయలేదని 200 మంది పైగా రైతులు ఉదయం నుండి యూరియా ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్నారని, సొసైటీ కార్యాలయం వద్ద కానీ, జగన్నాథపురం రైతు వేదిక వద్ద కానీ రైతులకు ఒక బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నారని ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసి ఆ ఒక బస్తా యూరియా కూడా దొరకక కొంతమంది వెను తిరుగుతున్నారని, 5 ఎకరాలు, 10 ఎకరాలు వ్యవసాయం చేసే రైతుకి ఒక బస్తా యూరియా ఇస్తే ఏమి సరిపోతుందని వారు ఎన్ని రోజులు యూరియా కోసం వేచి ఉండాలని, సంబంధిత అధికారులు శ్రద్ధ తీసుకొని పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద మరియు జగన్నాథపురం రైతు వేదిక వద్ద రైతులకు ప్రతిరోజు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి రైతుకి రెండు యూరియా బస్తాలకు పైగా ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, కొట్టె రాఘవేంద్ర (రవి) గంగాధరి పుల్లయ్య, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గజ్జెల రితిక్, కాంపెల్లి నవీన్, కూరెల్లి మురళి మోహన్, చిన్నకర్పన్ ప్రవీణ్, తోట సతీష్, గిద్దలూరి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.



# కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**మండల వైద్యాధికారి డాక్టర్ రేఖనార్సింగి సెప్టెంబర్ 17( మన వార్తా ప్రతినిధి)** నార్సింగ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేటి నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వస్తి నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10 నుండి అప్తాల్మిక్ కంటికి సంబంధించిన ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రత్యేక కంటి వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ శిబిరానికి తరలివచ్చి సద్వినిగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రేఖ తెలిపారు మండలంలోని వివిధ గ్రామాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ క్యాంపుకు వచ్చి చూపించుకోవాలని ఆమె తెలిపారు.

## పోషణ-ప్రారంభ విద్య సమగ్రంగా అందించడమే మా లక్ష్యం : ప్రాజెక్ట్ సీడీపీవో జ్యోతి




**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 17, మన వార్త ప్రతినిధి** భద్రాచలం స్థానిక ఎంపీడీఓ మీటింగ్ హాల్ నందు పోషణ్ భి పడాయి భి కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ప్రాజెక్ట్ సీడీపీవో సి. జ్యోతి మాట్లాడుతూ పోషణతో పాటు పిల్లల ప్రారంభ విద్యను సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో ప్రారంభించబడిందని, ఈ పథకం ద్వారా అంగన్వాడీ సెంటర్లను కేవలం పోషణ కేంద్రాలుగానే కాక చదువు చదివించే కేంద్రాలని, రెండు గంటలు ప్రతీరోజు క్రీడా పద్ధతిలో,ఉపకరణాలతో, స్థానిక భాషలో,పిల్లలకు ప్రీ-స్కూల్ బోధన ఇవ్వడం ప్రధానంగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లు షహనాజ్ సుల్తానా, అనసూర్య, చంద్రకళ,ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజలకు కొండంత ధైర్యం



**శ్రీరంగాపురం సెప్టెంబర్ 17 :(మనవార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ద్వారా ప్రజలు కొండంత ధైర్యంగా ఉన్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారుల చెక్కుల పంపిణీలో భాగంగా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని,అలాగే కొండంత ధైర్యంతో ప్రజలు ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటేష్ సాగర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్,మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి,సోషల్ మీడియా కన్వీనర్ రమేష్,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..



**నిజాంపేటసెప్టెంబర్ 17( మన వార్తా ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలో మూల విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్రహ్మం గారి ఆలయ ప్రాంగణం వద్ద విశ్వకర్మ చిత్రపటానికి ఉంచి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పులిమామిడి నరసింహ చారి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ,కోశాధికారి ఎల్లం,రామస్వామి, బాల్ నర్సింలు, సుదర్శనం,స్వామి, బాబురావు,మురళి, నాగరాజు, రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## మునగాల మోడల్ స్కూల్ లో ప్రజాపాలన దినోత్సవం



**మన వార్త సెప్టెంబర్ 17 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి )** మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించి నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికిన రోజుగా ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ 75వ జయంతి సందర్భంగా ఇల్లంతకుంటలో రక్తదాన శిబిరం



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 17 (మనవార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం,మోడీ 75వ జన్మదినం సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ యువకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని బీజేపీ కార్యకర్తలు యువకులు ప్రజలు నరేంద్ర మోడీ వారి ఆయురారోగ్యాలు బాగుండాలని రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా మండల ఇంచార్జ్ అడిచెర్ల రాజు,ఓబిసి రాష్ట్ర నాయకులు. పాల్గొని ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం,జిల్లా నాయకులు బత్తిని సాయగౌడ్,దురిశెట్టి శ్రీనివాస్,కొలనూరి ముత్తవ్వ,మామిడి హరీష్,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,మండల నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్,పెంటల వేణు,కొమ్ముల అశోక్,లంకోజీ చంద్రం,కట్కూరి తిరుపతి,గుంటి మహేష్,మరియు వివిధ మోర్చల నాయకులు మండలంలోని భూత్ అధ్యక్షులు అందరు మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారెడ్డిపల్లె మహిళలు కాలి బిందెలతో రోడ్డు పై ధర్నా



**-మంచినీరు,రోడ్డు సమస్యలపై ఆవేదన....**

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 17 (మనవార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వంతడుపుల శివారు గ్రామమైన నా రెడ్డి పల్లె మహిళలు మా గ్రామంలో మంచినీటి సమస్య,రోడ్డు సమస్య పరిష్కరించాలని బుధవారం గ్రామస్తులు మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా నారెడ్డి పల్లె మహిళలు గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అధికారులకు మంచినీరు కొరత ఉందని,రోడ్డు మరమ్మత్తులు చేపియ్యాలంటూ ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని అగ్రహం వ్యక్తం చేశారు. మా గ్రామాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోరా చెప్పండి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ మేము మండల కేంద్రానికి వెళ్లాలంటే రోడ్డు బాగా లేక నానా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గత వారం రోజుల నుంచి మంచినీరు రాకపోవడంతో వ్యవసాయబావుల వద్దకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నామని అన్నారు. మా గ్రామంలో హ్యాండ్ బోర్లు కూడా లేకపోవడం ఇబ్బందిగా ఉన్నది గత కొంతకాలంగా గ్రామపంచాయతీ కార్యదర్శి మండలాధికారులకు ఎన్నోసార్లు వారికి విన్నవించుకున్నామని ఆయన ఎవరు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు మా సమస్యలు పరిష్కారం చేయకపోవడం వలన ధర్నాకు దిగామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కన్నువిప్పు కలిగి మా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డుపై మహిళలు ఖాళీ బిందెలతో బైఠాయించారని మండల పోలీసులు అక్కడకు చేరుకొని ధర్నా విరమించాలని కోరగా మండల అధికారులు ఇక్కడికి వస్తే విరమిస్తామని వారు డిమాండ్ చేశారు. చివరకు ఇల్లంతకుంట ఎంపీడీవో శశికళ వారు ఈ విషయాన్ని తెలుసుకొని అక్కడికి చేరుకొని గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు చరవణి ద్వారా ఉన్నతాధికారులకు ఎంపీడీవో ఈ విషయాన్ని తెలియజేయగా ప్రతిపాదనలు పంపామని తొందర్లోనే సమస్యలు పరిష్కరిస్తామని వారు తెలిపిన విషయాన్ని ఫోన్ ద్వారా స్పీకర్ ఆన్ చేసి గ్రామస్తులకు వినిపించారు. ఎంపీడీవో హామీతో నారెడ్డిపల్లి గ్రామస్తులు ధర్నాలు విరమించారు. ఇప్పటికైనా మా బాధలు తక్షణమే తీర్చాలని అలాగే ఎంపీడీవోకు అక్కడే వినతి పత్రం అందజేశారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు



**నిజాంపేట సెప్టెంబర్ 17( మన వార్తా ప్రతినిధి)** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిజాంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తాహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .మండలం నూతనంగా ఏర్పడినప్పటి నుండి మండలంలో ఏర్పడిన ప్రధాన సమస్య జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కాబట్టి ఈ విషయాన్ని జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. త్వరలో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అజ్గర్, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి సిద్ధ రాములు, సహాయ కార్యదర్శి బాలరాజ్, సలహాదారులు భరత్ రెడ్డి, బండారీ చంద్రం, స్వామి, సంజీవ్ తదితరులు ఉన్నారు.

## బొలారం సంజీవరెడ్డి గార్డెన్స్ లో జార్జ్ విలియమ్స్ స్మరణ సభ ఘనంగా నిర్వహించారు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 17 మన వార్త :** బొలారం సంజీవరెడ్డి గార్డెన్స్ లో తొలిదశ, మలిదశ ఉద్యమకారుడు జార్జ్ విలియమ్స్ (86) స్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన సేవలు, ఉద్యమ సమయంలో చూపిన త్యాగం, కట్టుబాటు, నిస్వార్థం ఈ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని నాయకులు గుర్తు చేశారు. సభలో వి. ప్రకాశ్ రావు, శాంతి శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ పుష్పన్ కుమార్, 69వ ఉద్యమకారుడు రాందాస్ సంతోష్, జేఏసీ సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, ఏకే మురుగేశ్, ఢిల్లీ పరమేశ్, దోలి సుధీర్, దయాకర్, చెలిమెల మహేష్, శోభన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. నాయకుల నివాళులు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు జార్జ్ విలియమ్స్ జీవితాన్ని స్మరించుకున్నారు. వి. ప్రకాశ్ రావు మాట్లాడుతూ. విలియమ్స్ ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తి అన్నారు. అల్వాల్ 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ఆయన త్యాగం ఎప్పటికీ వృథా కాదు. సమాజంలో న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని పేర్కొన్నారు. రాందాస్ సంతోష్ మాట్లాడుతూ. మలిదశ ఉద్యమానికి విలియమ్స్ ఇచ్చిన దిశానిర్దేశం లేకపోతే మనం సాధించిన విజయాలు ఆలస్యమయ్యేవి అన్నారు. జార్జ్ విలియమ్స్ తన జీవితమంతా సామాజిక సేవకు అంకితం చేశారు. సామాన్య ప్రజల సమస్యలను ఎప్పుడూ తన సమస్యలుగా భావించి పరిష్కారం చూపడానికి కృషి చేశారు. స్వాతంత్రానంతర కాలంలో సామాజిక ఉద్యమాలు, విద్య, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి స్థానిక ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచింది. స్మరణ సభలో పాల్గొన్నవారు మౌన వ్రతంతో ఆయనకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. అటువంటి మహనీయుడి అడుగుజాడల్లో నడవడం మన అందరి బాధ్యత అని ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

## అమరుల త్యాగాలను స్మరించుకోవాలి: తహసిల్దార్ సరిత



**మన వార్త సెప్టెంబర్ 17 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు మరువలేనివని తహసిల్దార్ సరిత అన్నారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను అందరూ స్మరించుకోవాలని ఆమె కోరారు.

# నిరుపేద కుటుంబనికి ఆర్థిక సహాయం



**-అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు,వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్...**

**వెంకటాపురం సెప్టెంబర్ 17 మనవార్త** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోనీ వీరభద్రవరం గ్రామంలో గత సంవత్సర కాలంగా నిరుపేద కుటుంబనికి చెందిన గగ్గురి రామక్క వయస్సు మీద,పడి ఆరోగ్య సమస్యలతో బాధపడుతు ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 3 వేల రూపాయలు,25 కేజీల బియ్యం బస్తా అందజేసి మానవత్వం చాటుకున్నారు. నీరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,సొలం ఓంపతి,బంద రాము,గగ్గురి రమేష్,బట్ట నారాయణ, చీడెం రుశ్వేశ్వరరావు,చీడెం పుల్లయ్య,బట్ట శేఖర్, పూణెం రాజేష్,బట్ట నాగేస్,బట్ట త్రివేణి, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్,బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,ఎక్కిపోయిన సాయికిరణ్,దర్రాజు గురుమూర్తి,మంచెర్ల నరేష,బట్ట పురుషోత్తం,బంద శ్రీకాంత్, కొప్పుల ప్రసాద్, మంచర్ల రమేష్,మంచర్ల జక్కులు,మాటూరి సుదర్శన్, మంచర్ల అబ్బరాజు,కుంట సందీప్,బంధ సాంబం,కుంట సంపత్,సొలం నాగేశ్వరరావు, మునిగేలా ఊర్మిళ,మంచర్ల రేవతి,మాటూరు సరోజిని, బట్ట సుభద్ర,మునిగేల వరలక్ష్మి,మంచెర్ల వెంకటేశ్వరరావు,మాచర్ల పురుషోత్తం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## కౌకూర్ సామల లక్ష్మి నగర్‌లో కొత్త డ్రైనేజ్ పైపులైన్ పనులు త్వరలో ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 17 మన వార్త** :ఆల్వాల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలోని కౌకూర్ సామల లక్ష్మి నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ పనులు చేపట్టే నిర్ణయం తీసుకున్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు జలమండలి మేనేజర్ మల్లికార్జున, సిబ్బందితో కలిసి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే కొత్త డ్రైనేజ్ పైపులైన్ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్ యాదవ్, తిరుపతిరావు, రాజేష్ అలాగే స్థానికులు ఖాన్, పార్వతి, అనసూయ, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఔషాద వనంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు



**చేవెళ్ల నియోజకవర్గం సెప్టెంబర్ 17:మన వార్త ప్రతినిధి** నియోజకవర్గం లోని మొయినాబాద్ మండలం తొల్కట్ట గ్రామ సమీపంలో ఉన్న పీవీ నరసింహారావు ఔషాద వనంలో మొక్కలు నాటిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, చేవెళ్ల నియోజకవర్గ శాసన సభ్యుడు కాలే యాదయ్య మరియు రంగా రెడ్డి జిల్లా గ్రంధాలయం చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్పల్లి కృష్ణ రెడ్డి,మొయినాబాద్ మాజీ జడ్పిటిసి కాలే శ్రీకాంత్,సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్,మహేందర్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి,రాజు గౌడ్,బూర్ల మహేష్,మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదినంరోజున రోగులకు పండ్ల పంపిణీ...




**నిజాంపేటసెప్టెంబర్ 17( మన వార్తా (ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శ్రీ సాయి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సిద్ధరాంరెడ్డి, కిషన్ మెర్చా ఆకుల రమేష్,నరేష్ మహంకాళి, సందీప్ గౌడ్, అంజయ్య, జైల్ సింగ్,జాల పోచయ్య,శ్రీనివాస్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు



**-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క..**

**ములుగు సెప్టెంబర్ 17 మనవార్త** బుదవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణం లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం మంత్రి అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ మీసేవలో మోదీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 17 మన వార్త :** అల్వాల్ మీసేవా కార్యాలయంలో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్య రెడ్డి, 134, 133 డివిజన్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, నాయకులు ఉదయ్ ప్రసాద్, అనిల్ కుమార్, వినయ్ శేఖర్, ఎం.పీ. సింగ్, మైపాల్ రెడ్డి, సూర్య, కార్తిక్, ఆనంద్ రెడ్డి, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి...



**-బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి** భారతీయ జనతా యువ మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 72 మందికి పైగా రక్తదాతలు రక్తనాళం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతగానో అభివృద్ధి చేశాడో ప్రపంచంలోనే భారతదేశానికి ఘనమైన కీర్తి ఇచ్చిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ జీ ఆయన చేసిన అభివృద్ధి పనులను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , సేవ పక్షం జిల్లా కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి , బుల్లెట్ మాధురి చంద్ర , సేవ పక్షం పట్టణ కన్వీనర్లు కొల్లూరు సతీష్ , కొలిచేలిమా మల్లికార్జున్ , ఇండ్ల సత్యవతి , కానుగుంట్ల రమేష్ , బిజెపి సీనియర్ నాయకులు పాశం భాస్కర్ , నర్ల నర్సింగ్ రావు , పోతంశెట్టి రవీందర్ , కొప్పుల యాదిరెడ్డి , కాదురి అచ్చయ్య , వంగవీటి విజయభాస్కర్ రెడ్డి , సుర్వి శ్రీనివాస్ , జైనపల్లి శ్యాం సుందర్ రెడ్డి , పట్నం శ్రీనివాస్ , గూడూరు నరోత్తం రెడ్డి , తడిసిన మల్లారెడ్డి , వైజయంతి , మంగ నరసింహారావు , ఉదరి లక్ష్మి సతీష్ , గౌలికర్ కిషన్ జి తోపాటు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు దిడ్డీ బాలాజీ , వెంకట్ రెడ్డి , చంద్రశేఖర్ తోపాటు రక్తదాతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో విశ్వకర్మ జయంతి వేడుకలు...



**-విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసిన రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.**

**-పాల్గొన్న జిల్లా అధికారులు విశ్వకర్మ సంఘాల నాయకులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా , దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహోన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం "జయంతి" వేడుకలను బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , బీసీ వెల్ఫేర్ అధికారి సాహితి , విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు , చిత్రం పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.

## బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**-పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ నేడు ఈ ప్రాంత ప్రజలు పండగలా జరుపు కుంటున్నటువంటి జిల్లా ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనాటి నిజాం ప్రభుత్వా నియంతృత్వం రజాకార్ల ఆకృత్యాలతో ఈ ప్రాంతం నలిగి పోయిందన్నారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వారి పోరాటాలను త్యాగాలను కొనియాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వాన్ని కూడా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కాటూరి అచ్చయ్య , కొప్పుల యాదిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి , జిల్లా కార్యదర్శిలు తడిసిన మల్లారెడ్డి , వైజయంతి , మేడి కోటేష్ , సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్ , మాయ దశరథ , పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగ నరసింహారావు , మీడియా కన్వీనర్ ఆఫ్టర్ రామకృష్ణ , మాజీ కౌన్సిలర్ ఊదరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం




**మన వార్త సెప్టెంబర్ 17 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** సూర్యాపేట ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, కోదాడ షీ టీం వారు చిలుకూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో షీటీమ్స్,సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను,మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ, కోదాడ షీ టీం హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి, నాగేంద్ర బాబు ఉపాధ్యాయునిలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి )**ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం.సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది.నూతన రేషన్ కార్డులు: జిల్లాలో కొత్తగా 14 వేల 75 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 30 వేల 376 మంది కుటుంబ సభ్యుల పేర్లు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగింది. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం మొత్తంగా రూ. 46 వేల 689 కోట్లు సమకూర్చింది. జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 119 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన 315 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు.గృహజ్యోతి పథకం: ద్వారా మార్చి 2024 నుంచి ఆగస్ట్ 2025 వరకు మొత్తం 17 లక్షల 52 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 67 కోట్ల 70 లక్షల లబ్ది చేకూర్చాము. జెగ్గారావుపల్లి, పద్మనగర్, పాపయ్యపల్లి, గుండారం, తిప్పాపూర్(వేములవాడ)లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల కోసం ఎన్.పీ.డీ.సీ.ఎల్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వైద్యారోగ్య శాఖ : ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వైద్యారోగ్యంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేయడం జరిగింది. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచగా, డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి ఆగస్ట్ 2025 వరకు 24 వేల 154 మంది రోగులు రూ. 62 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది. జిల్లాలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటిదాకా 4వేల 795 చెక్కుల ద్వారా రూ. 16కోట్ల 85 లక్షలు,కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి తహశీల్దార్ కార్యాలయంలో డ్రైవరే అన్నీ..!

-ఎమ్మార్వో కి షాడో గా డ్రైవర్...
-కంప్యూటర్ ఆపరేటర్ గా కూడా పనులు...
-ఏ పని అయినా ఆయన డ్రైవర్ కి చెపితే ఖతమే...






**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 17, మనవార్త.** హసన్ పర్తి తహశీల్దార్ కార్యాలయంలో ఏ పని కావాలన్న ఎమ్మార్వో నీ కలవనవసరం లేదు. కేవలం ఆయన కారు డ్రైవర్ని కలిస్తే చాలు, ఎంత పెద్ద పని అయినా అయిపోవాల్సిందే. డ్రైవర్ తోనే కంప్యూటర్ ఆపరేటింగ్ పనులు కూడా చేయిస్తున్న షాడో తహశీల్దార్..! ఏ అర్హత ప్రకారం ఎమ్మార్వో డ్రైవరు ఆఫీసు డ్యూటీ చేస్తున్నాడు అని ప్రశ్నిస్తున్న సామాజిక కార్యకర్తలు.డ్రైవర్ ఆఫీసు పనులు చేయడం ఏంటని అయోమయంలో ప్రజలు. అంతా తానై నడిపిస్తున్న డ్రైవర్,చోద్యం చూస్తున్న సిబ్బంది. రెవిన్యూ శాఖలో కొత్త ఒరవడి సృష్టిస్తున్న ఓ ఎమ్మార్వో కథ.**త్వరలో మీ ముందుకు పూర్తి కథనంతో...**

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి / సెప్టెంబర్ 17 ( మన వార్త )** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శిగా కోతుల నడుమ గ్రామానికి చెందిన శ్రీకాంత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా సమాచార హక్కు చట్టం ద్వారా తన వంతు కృషి చేస్తానని నా నియామకానికి సహకరించిన ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సతీష్ వై. సతీష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గుండెపోటుతో భార్య మృతి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్త



**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):**గుండెపోటుతో భార్య మృతి చెందగా, ఆమె లేనిదే తాను ఎందుకు బతకాలని భావించిన భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న ఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు దిడ్డి శ్రీదేవి (53) అనే మహిళ బుధవారం గుండెపోటుతో మృతి చెందింది. దీంతో "ఇక తాను కూడా బ్రతకను" అని భావించిన మృతురాలి భర్త, మాజీ వార్డు కౌన్సిలర్ దిడ్డి సుధాకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.సుధాకర్-శ్రీదేవి దంపతులకు కుమారుడు ఆదర్శ్ యూఎస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. తల్లి మరణ వార్త తెలుసుకున్న ఆదర్శ్ హుటాహుటిన విమాన టికెట్ బుక్ చేసుకుని బయలుదేరినట్లు సమీప బంధువులు తెలిపారు. గురువారం అర్ధరాత్రి వరకు ఆదర్శ్ జమ్మికుంటకు చేరుకునే అవకాశం ఉంది. కాగా, పోలీసులు సుధాకర్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకొని అతని వాంగ్మూలాన్ని రికార్డు చేసుకున్నారు. ఇదిలా ఉండగా శ్రీదేవి మృతిపై స్వల్ప అనుమానం వ్యక్తమవుతుండగా, కుమారుడు ఆదర్శ్ వచ్చిన తర్వాతే శ్రీదేవి మరణంపై పూర్తిగా స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -17 ( మన వార్త ప్రతినిధి )** బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, బీసీ కుల సంఘాల నాయకులు జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతతో, భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు గా ఉన్నారని మన భవిష్యత్తు తరాలు వారు ఇలాంటి మహనీయుల గురించి తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జండాను ఆవిష్కరించి కమీషనర్



**జహీరాబాద్, సెప్టెంబర్ 17 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ సుభాష్ రావు దేశ ముఖ్ స్థానిక కార్యాలయ ఆవరణలో జాతీయ జండాను ఆవిష్కరించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వాతంత్ర్య సమర యోధులు కరంచంద్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):**సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.జమ్మికుంటలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్ జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. అలాగే మండల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకట్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పోలీస్ స్టేషన్లో సీఐ రామకృష్ణ గౌడ్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో,వ్యవసాయ మార్కెట్ లో కార్యదర్శి మల్లేశం జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలినమైన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.1948 సెప్టెంబర్ 17 తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది, భారత దేశంలో విలీనమైన ఎంతో ప్రాముఖ్యత గల సెప్టెంబరు 17వ తేదీని 'తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం' గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వీరయోధులను అందరం స్మరించుకోవాలని చూచించారు. ఈ ఆయా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో స్వాస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం...



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి** భారత ప్రభుత్వం ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం "స్వాస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమ దేశ వ్యాప్తంగా 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 నిర్వహించాబడును. ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం రోజు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు 8 ప్రత్యేక వైద్య విభాగాల నిపుణులచే వైద్య పరీక్షలు , చికిత్సలు అందించబడు తున్నాయి. ఈ పథకాన్ని ప్రతి మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండగలరని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలోని మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరాలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పట్టణ ఆరోగ్య కేంద్రం , బస్తి దవాఖానలలో , ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు , సామజిక ఆరోగ్య కేంద్రాలు , జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8 రకాల స్పెషలిస్టు వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపు లు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 నిర్వహించాబడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా ప్రజా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ముందుగా ఈ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నోటి క్యాన్సర్ , బ్రెస్ట్ క్యాన్సర్ , సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే త్వరగా చికిత్స చేయించు కొని నయం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. క్యాన్సర్ మొదటి దశలో గుర్తించడం చాలా ముఖ్యం అని , గుర్తించడంలో ఆలస్యం జరిగితే వ్యాధి ముదిరి చికిత్సలో ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం , సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం. సికెల్ సెల్ డిసీజ్ కార్డుల జారీ , కౌన్సెలింగ్ అందించడం. గైనకాలజీ , నేత్ర , ఈఎన్టీ , డెర్మటాలజీ , సైకియాట్రీ , డెంటల్ సర్జన్ మొదలైన వైద్యులు శిబిరాల్లో పరీక్షలు నిర్వహించడం. యువత , మహిళలకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించ బడతాయి. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్త వయసులో ఉన్న అమ్మాయిలకు అవగాహన కల్పించడం , పలు ఆరోగ్యపరమైన అంశాలపై యువతకు చైతన్యం కల్పించడం జరుగుతుంది. కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతాయి. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మనోహర్ తెలిపారు.

# పరకాల లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**పరకాల,సెప్టెంబర్17 (మన వార్త ప్రతినిధి రమేష్)** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎందరో మహనీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17 శుభ దినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై,రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి,యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించారని అన్నారు.పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతం,అమరుల త్యాగం మరువలేనిది అని,పరకాల అమరుల చరిత్ర ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్ లు, వడ్డీ లేని రుణాలు, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, తాసిల్దార్ విజయలక్ష్మి,, సిఐ క్రాంతి కుమార్, ఎ ఎమ్ సీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, రూరల్ మండల్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సుధా అనిత రామకృష్ణ , మాజీ ఎంపీపీ స్వర్ణలత, సమన్వయ కమిటీ సభ్యులు మంద రామచందర్ ,చిన్నాల గునాథ్, పంచగిరి జయమ్మ, చందుపట్ల రాఘవరెడ్డి, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పబ్బ శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి, ఒంటేరు సారయ్య, ఏకు రాజు, నల్లల అనిల్, సదానందం గౌడ్, మాజీ ఎంపిటిసి రవి, మాజీ సర్పంచి రమేష్,ఎండి బాబా, శివదల బాలరాజు,ఎండి అలీ,ఆజి శ్రీకాంత్, రమేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 'ఈగల్-2' ఉందంటున్న నిర్మాత



ఒక ఫ్లాప్ సినిమాకు ఎవ్వరైనా సీక్వెల్ తీయాలని అనుకుంటారా? రెండు భాగాలుగా తీయాలనుకున్న సినిమాకు కొంత షూటింగ్ చేసి ఉంటే ఆలోచిస్తారేమో కానీ.. అలా కాని పక్షంలో అయితే మాత్రం సీక్వెల్ చర్చే ఉండదు. కానీ పీపుల్ మీడియా అధినేత టి.జి.విశ్వప్రసాద్ మాత్రం తన బేనర్లో వచ్చిన ఒక ఫ్లాప్ చిత్రానికి సీక్వెల్ చేయాలనుకుంటున్నారు. ఆ చిత్రమే.. ఈగల్. రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఈ చిత్రం గత ఏడాది ఫిబ్రవరిలో భారీ అంచనాల మధ్య రిలీజై నిరాశపరిచింది.ప్రోమోలు చూసి ఏదో ఊహించుకున్న ప్రేక్షకులకు ఈ సినిమా పెద్ద షాకే ఇచ్చింది. వీకెండ్లో కూడా సరిగా నిలబడలేకపోయిన ఈ చిత్రం.. తర్వాత పూర్తిగా చల్లబడిపోయింది. ఐతే సినిమా సరిగా ఆడకపోయి ఉండొచ్చు కానీ.. కంటెంట్ పరంగా ఇది తీసి పడేసే సినిమా కాదని అంటున్నారు విశ్వప్రసాద్. ఈగల్-2 తీయడంపై సీరియస్‌గానే ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్తీక్ ఈ సినిమాను బాగానే తీసినా.. పొజిషనింగ్ సరిగా లేదని.. స్క్రీన్ ప్లేలో కొంచెం మార్పులు ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈగల్ క్లైమాక్స్ వన్ ఆఫ్ ద బెస్ట్ అని.. ఆ విషయంలో రెండో మాట లేదని ఆయనన్నారు. అందుకే సీక్వెల్ తీయడం గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. థియేటర్లలో ఈ సినిమా ఉన్నంతలో బాగానే ఆడిందని.. అమ్మిన రేట్లతో పోలిస్తే నాలుగైదు కోట్ల నష్టమే వచ్చిందని ఆయన చెప్పారు.

# 'ప్రేమకు నమస్కారం'

## అంటున్న షణ్ముఖ్ జస్వంత్




యూఇన్‌ఫ్లూయెన్సర్‌గా యూట్యూబ్‌లో సెన్సేషన్ సృష్టించిన వారు ఇప్పుడు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తూ.. సక్సెస్ అందుకుంటున్నారు. ఇప్పుడు ఈ లిస్ట్‌లో మరో ఇన్‌ఫ్లూయెన్సర్ జాయిన్ అయ్యాడు. యూట్యూబ్ సన్సేషన్ షణ్ముఖ్ జస్వంత్ హీరోగా ఓ కొత్త మూవీని ప్రకటించాడు. ఈ చిత్రానికి వి. భీమ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఏబీ సినిమాస్ పతాకంపై అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. 'ప్రేమకు నమస్కారం' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీలో ఉల్క గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివాజీ, భూమిక కీలకపాత్రల్లో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తుంది. లవ్ ఫెయిల్యూర్స్.. లవ్ బ్రేకప్ అయిన వాళ్లంతా ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్న సంభాషణలు, వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ తమకు ఎలా హ్యాండ్ ఇచ్చారు అని చెప్పుకునే ఫన్నీ బాధలు అన్ని ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి. ఇక ఫైనల్‌గా షణ్ముఖ్ ఇది పాన్ ఇండియా ప్రేమ ప్రాబ్లమ్ అని చెప్పడం, మీరు అమ్మాయి దక్కలేదని మందుకు, సిగరెట్లకు ఖర్చు పెట్టే డబ్బులతో కైలాసగిరి దగ్గర ల్యాండ్‌తో పాటు కారు కొనుక్కోవచ్చు అని చెప్పే సంభాషణలు నేటి యూత్‌కు, వాళ్ల ప్రేమకు ఎంతో కనెక్ట్ అవుతాయి. టోటల్‌గా ప్రేమకు నమస్కారం అనే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో.. సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతూ యూత్‌ను ఆకట్టుకుంటుంది.

# ఊహించని సర్‌ప్రైజ్

## ఇవ్వబోతున్నాం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ'. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో కనిపించనుండగా..పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డీవీవీ దానయ్య నిర్మిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన ప్రియాంక మోహన్ ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది.''పవన్ కళ్యాణ్ గారు చాలా కష్టపడతారు. ఆయన ఒక రోజు ముందుగానే ఆ సన్నివేశానికి సిద్ధమై, దర్శకుడు, నటులను కలిసి, దానిని మరింత మెరుగుపరిచేందుకు చర్చిస్తారు. పలు సన్నివేశాలను మరింత అందంగా తీర్చిదిద్దారు. నేను 'సువ్వి సువ్వి' పాటలో మాత్రమే ఉన్నాను. సినిమాలో నాకు వేరే పాటలు లేవు. ఎందుకంటే 'ఓజీ' మొత్తం యాక్షన్ సీన్స్‌తో నిండి ఉంది. నేను ఈ సినిమా చూడలేదు. నాకు మొదటి రోజే పవన్ కళ్యాణ్ గారి అభిమానులతో చూడటం ఇష్టం. ఎవరో అన్నారు, సంధ్యా థియేటర్‌లో బాగుంటుందని వీలైతే ఈ స్క్రీన్‌లో మూవీ చూడాలని అనుకుంటున్నాను. అలాగే నాకు ఇమ్రాన్ హష్మీ గారితో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. దాని గురించి ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు. ఆ సర్ప్రైజ్ సెప్టెంబర్ 25న థియేటర్లలో చూడండి. చివరగా నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను.. గత కొద్ది కాలంగా కొందరు డబ్బులిచ్చి మరీ నాపై ట్రోల్స్ చేపిస్తున్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో నెగెటివిటీని ప్రచారం చేస్తున్నారు.

# నవంబర్‌లో మహిళల

## అంధుల టి20 ప్రపంచ కప్



మహిళల అంధుల టి20 ప్రపంచ కప్‌లోనూ పాకిస్తాన్ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో జరగనున్నాయి. భారత్, శ్రీలంక వేదికగా తొలి మహిళల అంధుల టి20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది.ఈ నేపథ్యంలో పాక్ మ్యాచ్‌లను కొలంబోలో జరుగుతాయని భారత అంధుల క్రికెట్ సంఘం వెల్లడించింది. వర్చువల్ మీటింగ్‌లో ఈ ప్రతిపాదనకు ప్రపంచ అంధుల క్రికెట్ మండలి అమోదం తెలిపింది. తొలి సీజన్ అంధుల మహిళల వరల్డ్ కప్ పోటీలకు మొదటగా భారత్, నేపాల్ ఆతిథ్య హక్కులు దక్కించుకున్నాయి. ఢిల్లీ, బెంగళూరుతో పాటు ఖాట్మండ్‌లో మ్యాచ్‌లు జరపాలని నిర్ణయించారు. కానీ.. నేపాల్‌లో ఇటీవల చెలరేగిన నిరసనలు, ప్రభుత్వ మార్పు.. కారణంగా శ్రీలంకను కో హోస్ట్‌గా చేర్చారు. నవంబర్ 11 నుంచి 25 వరకూ ఈ మెగా టోర్నీ జరగనుంది. 21 లీగ్ మ్యాచ్‌లు, రెండు సెమీఫైనల్స్ తర్వాత టైటిల్ పోరు జరగనున్నాయి. మహిళల అంధుల టి20 ప్రపంచ కప్ తొలి ఎడిషన్‌లో ఏడు జట్లు పోటీపడనున్నాయి. ఆతిథ్య భారత్, శ్రీలంకతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంక, అమెరికాజట్లు టైటిల్ కోసం బరిలో దిగుతున్నాయి. ఈ మెగా టోర్నీ కోసం ఇదివరకే దీపికా టిసి కెప్టెన్‌గా 16 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది భారత అంధుల క్రికెట్ సంఘం. ఆంధ్రప్రదేశ్ నుంచి కరుణ కుమారి జాతీయ జట్టుకు ఎంపికైన సంగతి తెలిసిందే.

# భారత్, పాక్ మ్యాచ్ 15 ఓవర్లే చూశా..

## ఆ మ్యాచ్‌కు ఓవర్ హైప్ అవసరం లేదు




ఆసియా కప్‌లో పాకిస్తాన్‌ను టీమిండియా చిత్తుగా ఓడించిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌పై భారత మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పాక్‌పై టీమిండియాది వన్ వే ట్రాఫిక్ అంటూ వ్యాఖ్యానించాడు. అందుకే ఫలితం తనను ఆశ్చర్యపర్చలేదన్నాడు. తాను కేవలం 15 ఓవర్లు మాత్రమే చూశానని, ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్‌లో మాంచెస్టర్ యునైటెడ్, మ్యాన్ సిటీ మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ చూశానని చెప్పాడు. అలాగే, టీమిండియాకు పాక్ కనీసం పోటీ ఇవ్వలేకపోయిందన్నాడు. ఆ జట్టులో నాణ్యమైన ప్లేయర్లు లేరని చెప్పాడు. భారత్, పాక్ మ్యాచ్‌పై హైప్ అవసరం లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'భారత్‌కు పాక్ కనీస పోటీ ఇవ్వడం లేదు. దానికి బదులు ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంకలతో భారత్ ఆడటాన్ని చూడాలనుకుంటున్నా. అఫ్గాన్‌తో కూడా ఓకే. భారత్‌కు పాక్ పోటీ అని అనుకోవడం లేదు. గత ఐదేళ్లుగా ఆ మ్యాచ్‌పై ఉన్న హైప్ పోయింది. అంతా వన్ వే ట్రాఫికే'అని గంగూలీ చెప్పుకొచ్చాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## నేటి యువత పెరియర్ రామస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి: జింక శ్రీధర్



**వేములవాడ సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి )** పెరియర్ రామస్వామి నాయకర్ 146వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని బహుజన సేన ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద పెరియర్ రామస్వామి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న నిచ్చెన మెట్ల వ్యవస్థపై అలుపెరుగని పోరాటం చేసిన పెరియార్ రామస్వామిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, దేశ మూలవాసలందరూ హేతువాద జ్ఞానంతో శాస్త్రీయంగా ఆలోచిస్తూ. సమాజంలో నేటికి ఉన్న అసమానతులపై పెరియార్ రామస్వామి స్ఫూర్తితో సామాజిక సమానత్వం కోసం పోరాడాలని, ద్రావిడ సంస్కృతిని కనుమరుగు చేయాలనే బ్రాహ్మణ మనువాద కుట్రలను తరిమికొట్టాలని, నూటికి 90 శాతం ఉన్న శూద్ర వర్గాలను కులం అనే వలతో బందీగా చేసి బహుజన రాజ్యాధికారం రాకుండా చేస్తున్న మత రాజకీయాలను కూకటి వేళ్లతో పెక్కిలించి మానవత భారతదేశాన్ని నిర్మించుకోవడం కోసం యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన ఆర్గనైజేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు నేదూరి శ్రీకాంత్, లక్కే దినాకర్, మల్లారం హరీష్, లక్కే ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ లో గంజాయి పట్టివేత...



**-నిందితుడు బిహారీ వాని వివరాలు వెల్లడించిన టాస్కోర్స్ సిఐ గోపాల్...**

**తూప్రాన్ సెప్టెంబర్ 17 (మన వార్త ప్రతినిధి)** మనోహరాబాద్ మండల కేంద్రంలోని పారిశ్రామిక వాడలో గంజాయి అమ్మకాలు కలకలం రేపుతున్నాయి. మెదక్ ఎక్సైజ్ టాస్కోర్స్ సిఐ గోపాల్ అందించిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఏ ఎఫ్ కోల్డ్ స్టోరేజ్ కంపెనీ పరిసరాలలో బీహార్ రాష్ట్రానికి చెందిన ముఖేష్ కుమార్ మండల్ చుట్టుపక్కల గ్రామాల యువకులకు గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని సమాచారంతో బుధవారం దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో నిందితుడి వద్ద లక్ష రూపాయల విలువచేసే 1 కిలో 350 గ్రాముల ఎండు గంజాయితో పాటు మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు విక్రయించిన, కొనుగోలు చేసినట్లు చట్టరితే నేరమని అలాంటివి ఎక్కడ జరిగిన తమకు సమాచారం అందించాలని వారి పేర్లు గోపియంగా ఉంచుతామని ట్రాన్స్ఫోర్ట్ సిఐ గోపాల్ తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ దాడులు చేపట్టినట్లు సిఐ గోపాల్ తెలిపారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ ఎస్సై బాలయ్య, హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, కానిస్టేబుల్స్ రాజు, నరేష్, రవి, హరీష్ లు పాల్గొన్నారు.

## టిఎల్ఎం మేళాలో బలరాం కు ప్రథమ స్థానం...



**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి)** జమ్మికుంట మండల స్థాయి టిఎల్ ఎం మేళా పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ మేళా కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాలలు మరియు యుపిఎస్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తెలుగు, ఇంగ్లీష్,గణితము మరియు ఈ వీ ఎస్ కు సంబంధించిన టిఎల్ఎం ను తయారు చేసి ప్రదర్శించారు. ప్రదర్శనలో తెలుగు సబ్జెక్టుకు సంబంధించి ప్రథమ స్థానంలో కోరపల్లి పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం తయారుచేసిన తెలుగు దర్పని ఎన్నిక కావడం జరిగినది. తెలుగు సబ్జెక్టు టీఎల్ఎం లో గుడిమిల్ల బలరాం ప్రథమ స్థానంలో నిలిచినందుకు కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు బలరా ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దబ్బేట రవీందర్ మాట్లాడుతూ మన పాఠశాలలోని బలరాం కు అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ విధంగా మన పాఠశాలకు గుర్తింపు తెచ్చిన బలరాం కి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇంకా జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కుమారి మేడం మాట్లాడుతూ సార్ చాలా రోజుల నుండి కష్టపడుతూ టి ఎల్ ఎం తయారుచేసి,మండలంలో ప్రథమ స్థానం లో నిలిచి నందుకు అభినందనలు తెలియజేశారు. ప్రథమ స్థానం లో నిలిచిన గుడిమిల్ల బలరాం మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని ఈ టిఎల్ఎమ్ తో పిల్లలకు విద్యపై ఆసక్తి పెంచే విదంగా బోదిస్తానని, పిల్లలు మండల స్థాయిలో నిర్వహించే పోటీలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, అవార్డు గ్రహిత బలరాం, కుమారి , స్పందన వి. వి., కవిత, మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో సాయి సదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు జమ్మికుంట పట్టణంలో సాయి సదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో బిజెపి మండల నాయకులు గాదే మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాలలో మొదటి స్థానంలో తీసుకురావడంలో అశ్లేష కృషి చేశారని వారు కొనియాడారు. ప్రపంచ గురువుగా దేశ ఔన్నత్యాన్ని దేశ సమగ్రతను కాపాడడంలో తనదైన ముద్రను, నాయకత్వ లక్ష్యాన్ని పునికి పుచ్చుకొని భారతదేశాన్ని శత్రుదేశాల కాపాడడంలో నిరంతరం కష్టపడుతూ భారతదేశాన్ని ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గుజరాత్ రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన మోడీ భారతదేశ ప్రధాని కావడం ఎంతో గర్వకారణంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. దేశభక్తి పునికి పుచ్చుకొని ఆర్ఎస్ఎస్ లో కార్యకర్తగా చేరి ఎన్నో ఉన్నత పదవులు అధిరోదించిన మహోన్న నేత అని వారు కొనియాడారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక రంగాన్ని అగ్రరాజ్యాల పోటీకి నిలిపిన పరిపాలన దక్షుడిగా వారు దేశానికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. మోడీ పరిపాలనలో భారతదేశంలో అనేక నూతన సంస్కరణను చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈటల అభిమానులు,నరేందర్, రాచపల్లి వెంకటేష్,రాములు, నిమ్మల శంకర్ పొట్యాల మల్లేష్, కొమురయ్య రాజు, మధుకర్, ప్రవీణ్, సుధాకర్, కుమార్, సమ్మిరెడ్డి, హబీబ్, శేఖర్, మహేంద్ర చారి, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ ర్యాలీ..



**-పరిశుధ్యంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలి...**

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛత హీ సేవ మెగా ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, సంఘ సభ్యులు,సిబ్బంది తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం. కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలను, భాగస్వామ్యం చేస్తూ పురాతన ఇనోవేటివ్ దేవాలయాలను, స్థలాలను శుభ్రం చేస్తామని ఇందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి జమ్మికుంట మున్సిపాలిటీని క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు మెప్మా అర్పిలు, పారిశుధ్య కార్మికులు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**-అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ,ఎమ్మెల్యేలు...**

**హనుమకొండ సెప్టెంబర్ 17(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అదాలత్ కూడలి లో తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు అమరవీరుల స్తూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల స్తూపం వద్ద నుండి హనుమకొండ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులు,ప్రజా పాలన, జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రసంగించారు. కాగా అంతకుముందు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించగా కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,మేయర్ గుండు సుధారాణి,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ. అజీజ్ ఖాన్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి కలెక్టర్ సందీప్ కుమార్



**-ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ లో ఇందిరమ్మ కాలనీలో పరిశీలన...**

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి)** ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నీరు నిలిచి ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. ఈ కాలనీలో సీ సీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో కావలసిన అన్ని వసతులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటన లో ఎంపీడీఓ శశికళ, శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి



**-ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ...**

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 17మన వార్త** ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు.

## వేములవాడలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**-పురాణాల్లో ప్రతిపాదించిన విశ్వకర్మ విశిష్టతను గుర్తుచేసిన పొలాస నరేందర్....**

**వేములవాడ సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి)** వాస్తు శిల్పి, సకల చరాచర సృష్టికి మూలకారకుడైన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో, అలాగే బాగవంతరావునగర్‌లోని సంఘ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూజలు, యజ్ఞ గుండాల కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ, “దేవతల వాస్తు శిల్పి, సకల సృష్టికి మూలకారకుడు అయిన విశ్వకర్మ భగవానుడి జయంతిని జరుపుకోవడం ఆనందదాయకం. ఆయన నుంచి ఇనుము, కర్ర, ఇత్తడి, రాతి, బంగారు–వెండి వృత్తులు పుట్టుకొచ్చినట్లు పురాణాలు పేర్కొంటున్నాయి” అన్నారు. అలాగే ఆయన, “విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణులు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఘనంగా జరుపుకుంటారు. పరిశ్రమల్లో, కర్మాగారాల్లో పరికరాలు, ఆయుధాలను పూజించే ఆచారం విశ్వకర్మ విశిష్టతను ప్రతిబింబిస్తుంది” అని చెప్పారు. “దేవతలకు ఆయుధాలు, విష్ణువుకు సుదర్శన చక్రం, నాలుగు యుగాల్లో ద్వారక, హస్తినాపురం, స్వర్గలోకం, సువర్ణలంక, ఇంద్రప్రస్థం వంటి ప్రఖ్యాత నగరాలను నిర్మించడం విశ్వకర్మ కళా ప్రతిభకు ఉదాహరణలు” అని నరేందర్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గిన్నెల శ్రీనివాస్, చందనం శ్రీను, పొలాస ఆదినారాయణ, మేడారం రవీందర్, పొలాస శంకరయ్య, శివ ప్రసాద్, కనపర్తి సత్తయ్య, జ్ఞానేశ్వర్, దేవనా చారి, చందనం ప్రసాద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డికి మానసిక స్థితి బాగోలేదు...



**జమ్మికుంట/హుజూరాబాద్, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):** కౌశిక్ రెడ్డి సీజో ఫెర్నియా అనే మానసిక జబ్బుతో బాధపడుతున్నాడని,వెంటనే కౌశిక్ రెడ్డిని దవాఖానలో చూపించాలని వారి కుటుంబసభ్యులను కోరారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా పరిపాలన దినోత్సవం భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి ఆనాటి రజాకార్ల నుండి పోరాడిన పోరాట యోధులనుగుర్తు చేసుకున్నారు.అనంతరం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ స్కూల్ పిల్లాడికంటే చిన్నవాడిలాగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు,రాష్ట్ర అభివృద్ధి,రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తామని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసే కౌశిక్ రెడ్డి దమ్ముంటే ఆధారాలు చూపెట్టాలని అన్నారు.ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓటు వేయలేదో చెప్పాలని,ఒక తెలుగువాడిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాల్సింది పోయి అసలు ఎన్నికకే దూరంగా ఉండి రాజకీయాలు చేయడం చూస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఎంత అక్కసుతో ఉన్నారో అర్థం అవుతుందని అన్నారు.అవినీతి గురించి,స్కాంల గురించి బీఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్,కవిత నే చెప్పారని,హుజురాబాద్ లో రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి ఒక్క కమిటీ వేయకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన కౌశిక్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గు చేటని,తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ,ఆలయాల,పార్టీ కమిటీలను నియమించామని ఇది కౌశిక్ రెడ్డికి మాకు ఉన్న తేడా అని అన్నారు.అంతేకాకుండా ఉద్యమ పార్టీగా మొదలెట్టి రాజకీయ పార్టీగా మారిన తర్వాత దేశంలోనే అత్యంత డబ్బు కలిగిన ప్రాంతీయ పార్టీగా ఎలా ఎదిగింది బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిగా తెలంగాణ ను దోచుకొని భారత రాష్ట్ర సమితిగా దేశాన్ని దోచుకోవడానికి బయలుదేరితే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్షానికి కూర్చోబెడితే పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటికే పరిమితం చేశారని అన్నారం.ఇకపై భారత రాష్ట్ర సమితిని బోగస్ రాష్ట్ర సమితిగా నామకరణం చేయాలని అన్నారు.కౌశిక్ రెడ్డి వన్ టైం ఎమ్మెల్యే అని,హుజూరాబాద్ భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదేనని,ఆరోపణల కంటే అభివృద్ధిలో పోటీ పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వేములవాడ అమరవీరుల స్తూపం వద్ద కళాకారుల నివాళులు



**వేములవాడ సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి )** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కళాకారులు కలిసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి మాట్లాడుతూ, "తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం (TUF) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, నాయకురాళ్లు, ఉద్యమ కళాకారులు, కళాకారిణులు, సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు" తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, కళాకారులు ముడికే తిరుపతి, మత్త కనుకయ్య, ఎర్రం దేవయ్య, మామిండ్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలు



**వేములవాడ సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో బీజేపీ నాయకులు జంటకోలగాలు మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వీట్ల పంపిణీతో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, పట్టణం నుండి 25 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి పాల్గొని, యువత రక్తదానంలో ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయమన్నారు. చెన్నమనేని వికాస్ రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మోదీ జన్మదినాన్ని కన్నుల పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. తదుపరి పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో యాచకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ "కలియుగ శివాజీ, హిందూ బంధువు నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరపడం గర్వంగా భావిస్తున్నాం. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సేవలు అందించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప రామకృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ధ్వని ఛానెల్ లోగో ఆవిష్కరణ....



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి)**
ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించే "తెలంగాణ ధ్వని" న్యూస్ ఛానల్ లోగోను మంగళవారం సిరిసిల్లలో ఆవిష్కరించారు. లోగో ఆవిష్కరణ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,"తెలంగాణ ధ్వని ప్రజల సమస్యలు, సామాజిక అంశాలు, సంస్కృతి, సంప్రదాయాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని, నిజమైన ప్రజా స్వరం ప్రతిధ్వనించే చానల్ కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. చానల్ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నయని ఛానెల్ సీఈఓ భరత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛానెల్ సీఈఓ కూడెల్లి భరత్ కుమార్, ముఖ్య సలహాదారు అరిగే రమేష్, బిట్ల గణేష్, కొల్లూరి శంకర్, పలువురు ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బిజెపి రాజకీయ కుట్రచేస్తుంది...



**-సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్...**
**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపిని తరిమి కొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా స్థానిక మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట చరిత్రను వక్రీకరించి రాజకీయంగా వాడుకోవాలని బిజెపి కుట్ర చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పోరాటం ఎందుకోసం జరిగింది అనేది పోరాటంలో పాల్గొన్న ప్రజలను అడిగితే తెలుస్తుంది. కానీ ఆ పోరాటంలో పాల్గొనని బీజేపీకి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 1946 నుండి1951 వరకు జరిగింది. ఈ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు వీర మరణం పొందారు. ఘన చరిత్ర కలిగిన పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించేందుకు బిజెపి నీచానికి ఒడిగట్టింది,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఇచ్చిన ఆశయాలు నెరవేరలేదు పేద బడుగు బలహీన వర్గాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలు సాధించేందుకు వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సీపీఎం మండల కమిటీసభ్యులు జక్కుల రమేష్ యాదవ్, బాసిరా సంపత్ రావు, వడ్లూరు కిషోర్ కుమార్, దండిగారి సతీష్, సల్ల కుమార్, సిరికొండ పోచయ్య, సల్ల సంపత్ ఎం కిరణ్, గిరవేణి రాజు, మధునయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్థిరమైన టెక్నాలజీల ద్వారా నిర్మాణాత్మక దేశాన్ని నిర్మించాలి



**హసన్ పర్తి సెప్టెంబర్ 17(మనవార్త ప్రతినిధి):** కిట్స్ వరంగల్ ఒక మాదకద్రవ్య రహిత క్యాంపస్లో ఇతర కళాశాలలకు ప్రేరణగా ఉందని, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞలు చేశారు అని ముఖ్య అతిథి, సామాజిక కార్యకర్త వరంగల్ కెయు ఈసీ సభ్యురాలు,డాక్టర్ కె.అనిత రెడ్డి,గౌరవ అతిథి,కేర్ క్యూర్ సంస్థ వ్యవస్థాపక సభ్యులు,డాక్టర్ ఆచార్య రవి కుమార్ వేలదండి ప్రకటించారు. బుధవారం కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్,వరంగల్ కిట్స్‌డబ్ల్యు కిట్స్ వరంగల్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సహకారంతో విద్యార్థుల కోసం మాదకద్రవ్యాల వినియోగంకి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమంను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్ వేదికపై సెషన్ ను నిర్వహించామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి,సామాజిక కార్యకర్త మరియు వరంగల్ కెయు ఈసీ సభ్యురాలు,డాక్టర్ కె.అనిత రెడ్డి మాట్లాడుతూ,డ్రగ్స్ కు నో చెప్పండి,నేను ముఖ్య అతిథిగా కాదు విద్యార్థుల ప్రయోజనం కోసం తల్లిగా నా వ్యక్తిగత సమయం ఖర్చు చేస్తున్నాను.కొంతమంది యువత మాదకద్రవ్యాల బానిసలు మానవ వేపన్,మానవ అక్రమ రవాణా మరియు వేశ్యలుగా మారుతున్నారు.కే యు పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్.రవికుమార్ విద్యార్థులకు మీ వ్యక్తిత్వం మీ విద్యతో పాటు ముఖ్యమైనది, ఇది సమాజ ప్రయోజనం కోసం మంచి సంస్కృతికి దారి తీస్తుంది అని సూచించారు.మాదకద్రవ్య రహిత సమాజంగా సమాజంలో మార్పు తీసుకురావడానికి విద్యార్థులు ఒక జెండా అవరోధం.చివరలో యువత మాదకద్రవ్యాలు తీసుకోకండి మరియు ఎవరినీ అనుమతించవద్దు అనే నినాదాన్ని ఇచ్చారు.అతిథి, కేర్ క్యూర్ సంస్థ వ్యవస్థాపక సభ్యుడు,డాక్టర్ ఆచార్య రవికుమార్ వేలదండి విద్యార్థి సమాజంలో జీవితం మరియు యవ్వనం,క్రమశిక్షణ మరియు శారీరక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మన దేశ మిషన్ పర్యవేక్షణలో యువత మాదకద్రవ్యాల వ్యతిరేక మిషన్‌లో కీలక భాగస్వామి. చివరికి వారు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞలు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సృజనాత్మకతను మరియు మంచి దృక్పథాలను చంపుతాయి. కంప్యూటర్ టెక్నాలజీలకు సంబంధించి నైపుణ్యాలను సులభతరం చేయడానికి అవసరమైన పద్ధతులను విద్యార్థి సమాజం అలవాటు చేసుకోవాలి. యువత స్థిరమైన టెక్నాలజీల ద్వారా నిర్మాణాత్మక దేశాన్ని నిర్మించాలి కానీ విధ్వంసకరం కాదని ఆయన తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో కె. యు పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్. రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్. ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, కిట్స్‌డబ్ల్యు యాంటీ-డ్రగ్ కమిటీ, కన్వీనర్, ప్రొఫెసర్ కె. శ్రీధర్, ఇతర సభ్యులు డాక్టర్ పి.నాగార్జున రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్ర, అసోసియేట్ ప్రొఫెసర్ పిఆర్ఓ,డా. డి.ప్రభాకరా చారి,260 మందివిద్యార్థులు మరియు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి ప్రతినిధులు సెషన్లలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా పాలన దినోత్సవంలో జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్...



**-విరాట్ విశ్వకర్మ స్వామికి పూలమాలలు వేసిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనలో అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రసంగించారు.భగవస్ శ్రీ విరాట్ విశ్వకర్మ వీర బ్రహ్మేంద్ర స్వామి యజ్ఞ మహోత్సవంలో పాల్గొని వీర బ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు విశ్వకర్మ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని చంపక్ హిల్స్ వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రోజు స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కార్యక్రమంలో జనగామ జిల్లా డిఎంహెచ్ఓ మల్లికార్జున్ , ఆరోగ్య సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఆ తర్వాత ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పర్యవేక్షించి రెండు రోజు పాపకు టికాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి అన్ని ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని. ఏ ఇంట అయితే స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఇంటిల్లిపాదిని జాగ్రత్తగా చూసు కుంటుందన్నారు. మా ప్రజా ప్రభుత్వంలో కూడా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి ముందు కెళ్తున్నామన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించ బడుతారో , ఆ సమాజం సన్మార్గంలో ముందు కెళ్తుందన్నారు. మహిళలు 24 గంటలు కుటుంబం కోసం కష్టపడుతూ వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని , ఇలాంటి కార్యక్రమాలను మహిళలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.